క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల మాస కల్యాణం


మాస కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మునుగోడు: మండల కేంద్రంలోని శివరామ క్షేత్రాలయంలో బుధవారం శివపార్వతుల మాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు హాజరై ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు కొండోజు నవీన్‌చారి, మునుగోడు గ్రామ పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు పాలకూరి నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు

నల్లగొండ: గొంతు నొప్పితో బాధపడుతున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బుధవారం నల్లగొండలోని రివాంజికల్ చర్చిలోజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏపీసీఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రేఖల భద్రాద్రి ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ కట్ట మోజెస్, హౌస్ ఆఫ్ ప్రేయర్ పాస్టర్లు మధుసూదన్, ఎం.డేవిడ్, సాల్మన్‌రాజు, విజయ్, ప్రవీణ్, రమేష్, యోవిల్, మెసేక్ ,శ్రీహరి, జాన్, రంజిత్, రఫికా సామేల్, రాజేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న డేటా ఎంట్రీ


కార్యాలయంలో డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

మర్రిగూడ: అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ మండలంలో కొనసాగుతోంది. బుధవారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయంలో డి.శ్రీనివాసులు డేటా ఎంట్రీని పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారక రామన్, ఆర్ఐ బషీర్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ రుద్రారపు వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బుధవారం అతడిని ఆ గ్రామంలోని శ్రీ రామాంజనేయ లారీ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాలకూరి రాకేష్, మెట్టు నాగశంకర్, నందిపాటి మహేష్, వీరమల్ల బాలరాజు, లోడె రవితేజ, పాలకూరి రాముల, ఆవుల వేణు, మెట్టు నరేష్ పాల్గొన్నారు.

మట్టి పనులు నాసిరకం


రోడ్డు వెంట పోసిన నాసిరకం మట్టి

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం తిప్పలమ్మగూడెంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన 55 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా మారాయి. ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసిన సదరు కాంట్రాక్టర్ రోడ్డు ఇరుపక్కల నాసిరకమైన మట్టిని పోయిస్తుండాన్ని గామస్తులు ఇటీవల అడ్డుకున్నారు. నాణ్యతాప్రమాణాలు పాటించకుండా పనులు చేయిస్తున్న విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, రోడ్డు వెంట గట్టి మట్టిని పోయించాలని గ్రామస్తులు కోరుతు న్నారు. ఈ విషయమై తిప్పర్తి పీఆర్ ఏఈ రాములును ఫోన్‌లో సంప్రదించగా గ్రామంలో సీసీ రోడ్డు పక్కన మట్టి పోసే పనులను గ్రామస్తులు అడ్డుకున్న విషయం వాస్తవమేనని, ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పనులను నిలిపేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామని తెలిపారు. నాణ్యమైన మట్టిని పోయిస్తామని వివరణ ఇచ్చారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

మర్రిగూడ : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, గట్టుప్పల మండలాల జీవశాస్త్రం ఉపాధ్యాయులకు బుధవారం ఉన్నతిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మర్రిగూడ కాంప్లెక్స్ హెచ్‌ఎం నీరుడు అంజయ్య, రిసోర్స్ పర్సన్స్ పి.వెంకట్‌రెడ్డి, జె.మధు, విజిత పాల్గొన్నారు.

నేడు బీజేపీ సమావేశం

నల్లగొండ టూటౌన్: బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం గురువారం ఉదయం 10:30 గంటలకు నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు.

నిధులు ఉన్నా.. పనులు సున్నా!

- జీటీ రెన్యూవల్‌కు నోచుకోని మాధారం కలాన్, గురుజాల రోడ్లు
- ఐదు నెలల క్రితం మంజూరైన రూ.6.05 కోట్ల నిధులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో శిలాఫలకానికే పరిమితం
- ప్రభుత్వం మారడంతో అగ్రిమెంట్ల వద్దే నిలిచిన ప్రక్రియ


గుంతలమయంగా మారిన మాధారంకలాన్ -ఇటుకులపహాడ్ రోడ్డు


మట్టి రోడ్డును తలపిస్తున్న గురుజాల-చిత్తలూరు బీటీ రోడ్డు

శాలిగౌరారం: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా మారింది శాలిగౌరారం మండలంలోని రెండు ప్రధాన పంచాయతీరాజ్ (పీఆర్) రోడ్ల పరిస్థితి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్లు అభివృద్ధికి నోచుకోకుండా పోయాయి. దశాబ్దకాలంగా అభివృద్ధి చెందకుండా అధ్వానస్థితిలో ఉన్న మండలంలోని మాధారంకలాన్-ఇటుకులపహాడ్, గురుజాల-చిత్తలూరు పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 2023లో రూ.6.05 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి ఆర్థిక, సాంకేతిక అనుమతులు కూడా రావడంతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. ఈక్రమంలో మాధారంకలాన్-ఇటుకుల పహాడ్ రోడ్డు నిర్మాణ పనులను మహబూబాబాద్‌కు చెందిన ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. కానీ ప్రభుత్వం నుంచి అగ్రిమెంట్ చేసుకోలేదు. అయినప్పటికీ గడచిన అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందనే ఉద్దేశంతో ఆర్భాటంగా గతేడాది అక్టోబర్ 4న అప్పటి స్థానిక ఎమ్మెల్యే చేతులమీదుగా పనుల ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరింపజేశారు. కానీ నాటినుండి నేటివరకు నాలుగు నెలలు గడిచినా కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల అగ్రిమెంట్ చేసుకోలేదు. అగ్రిమెంట్ చేసుకోవాలని పంచాయతీరాజ్‌శాఖ అధికారులు కూడా కాంట్రాక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. నిర్ణీత సమయంలో స్పందించకపోతే టెండర్ రద్దు జరిగే అవకాశం ఉంటుందని, దీంతో ప్రక్రియలో భాగంగా మరోమారు టెండర్లను ఆహ్వానించాల్సి వస్తుందని అధికారులు అంటున్నారు. ఇదిలా ఉండగా గురుజాల-చిత్తలూరు రోడ్డు బీటీ రెన్యూవల్ పనులు ఇంకా టెండర్లు పిలిచే దశలోనే ఉన్నాయి.

చేపట్టాల్సిన పనులు ఇలా..

మండలంలోని మాధారంకలాన్-ఇటుకులపహాడ్, గురుజాల-చిత్తలూరు పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి పరిచేందుకు ఇప్పటికే రూ. 6.05 కోట్లు నిధులు మంజూరయ్యాయి. గత అంచనాల ప్రకారం ఈ నిధుల్లో మాధారంకలాన్-ఇటుకులపహాడ్ వరకు 3.7 కిలోమీటర్ల పొడవు ఉన్న రోడ్డును రూ. 3.50 కోట్లతో నూతన విధానంతో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలి. అలాగే గురుజాల-చిత్తలూరు వరకు 8 కిలోమీటర్ల పొడవు ఉన్న రోడ్డును రూ. 2.55 కోట్ల వ్యయంతో బీటీ రెన్యూవల్‌గా అభివృద్ధి చేయాల్సి ఉంది.

త్వరగా పనులు ప్రారంభించాలి



గురుజాల-చిత్తలూరు రోడ్డును బీటీ రెన్యూవల్‌తో అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలి. ప్రధానంగా రోడ్లను అభివృద్ధి పరిచి ప్రజల మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. రోడ్ల అభివృద్ధి చెందితేనే మండలం మరింత అభివృద్ధి చెందుతుంది.

– దాసరి వెంకన్న, చిత్తలూరు, శాలిగౌరారం మండలం

ప్రజలు అవస్థలు పడుతున్నారు



మండలంలోని మాధారంకలాన్-ఇటుకులపహాడ్ రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలతో అధ్వానంగా మారింది. ఇటుకులపహాడ్ గ్రామానికి ఉన్నది ఈ ఒక్కరోడ్డే కావడంతో ఈ రోడ్డుపై ప్రయాణించేందుకు ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డును బాగు చేయాలి.

– ఇంద్రకంటి శ్రీనివాసులు, ఇటుకులపహాడ్, శాలిగౌరారం మండలం

అగ్రిమెంట్ కాగానే పనులు ప్రారంభిస్తాం



మండలంలో రెండు రోడ్ల అభివృద్ధికి ఐదు నెలల క్రితం రూ.6.05 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఇటుకులపహాడ్ రోడ్డుకు టెండర్ల ప్రక్రియ పూర్తయి అగ్రిమెంట్ కావాల్సి ఉంది. గురుజాల-చిత్తలూరు రోడ్డుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుంది. అవి కాగానే పనులు ప్రారంభిస్తాం.

– భరత్, పీఆర్ ఏఈ, శాలిగౌరారం

నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు


కలెక్టర్ హరిచందనను కలిసిన సీపీఐ నాయకులు

నల్లగొండ టౌన్: జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దాసరి హరిచందనను బుధవారం సీపీఐ, టీఎన్‌జీవోస్ నాయకులు మర్యాదపూర్వకంగా వేర్వేరుగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, ఎల్.శ్రావణ్‌కుమార్‌తోపాటు టీఎన్‌జీవోస్ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ యూనియన్ చైర్మన్ ఎం.శ్రవణ్‌కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, చేపూరి నరసింహాచారి, వెల్లంకి మాధవి, నాగిళ్ల మురళి, కె.దయాకర్‌రావు, మేడి జయరావు, తిరునగరి రమాదేవి, డి.లక్ష్మి, వి.భాస్కర్, ఆకునూరి లక్ష్మయ్య, రేణుక, కత్తుల మనోజ్, ప్రదీప్, జె.శేఖర్‌రెడ్డి, బీమనపల్లి దుర్గయ్య, పేరం వెంకటయ్య, ఎస్‌కే.వహీద్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మునుగోడులో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.570 కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టకపోతే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని నిలదీస్తామన్నారు. బెల్టు దుకాణాలను మూసివేయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎవరైనా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగిస్తున్నట్లు సమచారం అందిస్తే ఆ వ్యక్తికి తాను రూ. 2వేల నజరానా ఇస్తానని ప్రకటించారు. ఓడిపోయామని బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని, అందరికీ అండగా ఉంటానన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మిసైదులు, ఈద నిర్మలశరత్‌బాబు, చెర్కు క్రిష్ణయ్య, బొల్గూరి లింగయ్య, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

జయమ్మ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

మర్రిగూడ: మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్లు రాంరెడ్డి సతీమణి కల్లు జయమ్మ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, బచ్చు రామకృష్ణ, పందుల యాదయ్యగౌడ్, కొలుకులపల్లి యాదయ్య, మారగోని వెంకటయ్య, పందుల రాములుగౌడ్, నూన్సావత్ గోపినాయక్, ఎడ్ల శ్రీరాములు, పందుల కృష్ణ తదితరులు ఉన్నారు.

విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న భిక్షపతి, టీఎస్‌పీటీఏ ప్రతినిధులు

నల్లగొండ: విద్యారంగాన్ని పరిరక్షించుకుందామని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌పీటీఏ) వార్షిక క్యాలెండర్ 2024ను బుధవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామపంచాయతీల పరిధిలో పాఠశాల లేని ప్రాంతాలను గుర్తించి పాఠశాలలను తెరిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉర్దూ పాఠశాలలు ఉన్న చోట ఉపాధ్యాయులను నియమించుకునేందుకు అనుమతినిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీటీఏ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, ప్రధాన కార్యదర్శి ఎండీ. షాహీన్ తయ్యబ్, కార్యదర్శి ఎ.రాములు, సంఘం నాయకులు హబీబ్ మహమ్మద్, ఎండీ.అలీమ్, జుబేర్,హబియాబాని, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశాలు

మునుగోడు: ప్రతి మూడు నెలలకు ఒకమారు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం గురువారం మునుగోడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలలోపు సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటు అన్నిశాఖ అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని కోరారు.

నార్కట్‌పల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జి.యాదగిరి తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులతోపాటు అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి నివేదికతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

యువతకు ఉపాధి కల్పిస్తాం


మాట్లాడుతున్న పవన్ మోటార్స్ ఎండీ చంద్ర పవన్‌రెడ్డి

నల్లగొండ రూరల్: జిల్లాలో యువతకు ఉపాధి కల్పించేందుకు తమ సంస్థ బ్రాంచ్‌లను విస్తరిస్తామని పవన్ మోటార్స్ ఎండీ కోమటిరెడ్డి చంద్రపవన్‌రెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లిలోని పవన్ మోటార్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత డిసెంబర్‌లో 400 కార్లు అమ్మి రికార్డు నెలకొల్పామని పేర్కొన్నారు. సిబ్బంది కృషికి కృతజ్ఞతలు తెలిపారు. 2011 నుంచి మిర్యాలగూడ, కోదాడ, సూర్యాపేట, భువనగిరి, చౌటుప్పల్, కొండమల్లేపల్లి, షేర్‌లింగంపల్లి, రాయదుర్గం, లింగంపల్లి, ఇబ్రహీంపట్నం, సఫిల్‌గూడ, మల్కాజిగిరిలో బ్రాంచ్‌లను ప్రారంభించామని తెలిపారు. అంతకు ముందు కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, రవిరెడ్డి, కీర్తిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆ కౌన్సిలర్లను అనర్హులుగా ప్రకటించాలి


కలెక్టర్ హరిచందనను కలిసిన మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్: బీఆర్ఎస్ పార్టీ జారీ చేసిన విప్ ఉల్లంఘించి అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన కౌన్సిలర్లను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ నీలగిరి మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి బుధవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. విప్ ఉల్లంఘనపై వెంటనే విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరిచందనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు మరమ్మతులు చేయాలి

చండూరు: మండలంలోని అంతంపేట గ్రామం నుంచి దేవలతండా, రగ్యాతండాల మీదుగా కుదాబక్షపల్లి గ్రామం వరకు గుంతలమయంగా మారిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని గట్టుప్పల్ మండల బీఎస్ఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బానావత్ సుధాకర్ నాయక్ డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డును బాగు చేయించాలని కోరారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు


క్రికెట్ క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న రేణుకఅశోక్‌రెడ్డి

శాలిగౌరారం: క్రీడాపోటీలతో క్రీడాకారుల మధ్య స్నేహసంబంధాలు మెరుగు పడతాయని భైరవునిబండ సర్పంచ్ దండ రేణుకఅశోక్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని భైరవునిబండ గ్రామంలో ఉమామహేశ్వర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 వరకు జరుగనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ నరిగె శంభయ్య, వార్డు సభ్యులు రాంబాబు, రేణుక, రాంరెడ్డి, శ్రీశైలం, మాధవి, శ్రీరాములు, రాధ, నాయకులు పినికేశి పుల్లారెడ్డి, పదాల శంకరయ్య, ఈదులకంటి యాదయ్య, ఎస్‌కె గౌస్, క్రీడల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎన్‌పీఎస్ వార్షికోత్సవం

నల్లగొండ: నల్లగొండలోని ది నల్లగొండ పబ్లిక్ స్కూల్ (ఎన్‌పీఎస్)లో బుధవారం సాయంత్రం స్కూల్ 39వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వేదకుమార్ మణికొండ, ధనుంజయ్‌సముద్రాల, జగిని భీమయ్య, డి.అమరేందర్‌రావు, పుల్లెంల వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడిగా యాదగిరి



కట్టంగూర్: ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల (ఎఫ్ఏల) సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన ఎఫ్ఏ దాసరి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సునిత, ఏపీఓ రాంమోహన్ సమక్షంలో మండల ఎఫ్ఏల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షురాలిగా పొడిచేటి నిర్మల, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా ఊట్కూరి సతీష్, కోశాధికారిగా గద్దపాటి స్వాతి ఎన్నికయ్యారు.

వాసవి, వనిత క్లబ్ కార్యవర్గాల ఎన్నిక


వాసవి క్లబ్ సభ్యులకు ఎన్నిక పత్రాలు అందజేస్తున్న ఆ క్లబ్ ప్రతినిధులు

చిట్యాల: పట్టణ వాసవి లెజెండ్, వనిత క్లబ్ నూతన కార్యవర్గాలను బుధవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వీర్లెలి సతీష్, జోనల్ చైర్మన్ గండా శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. వాసవి లెజెండ్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా వనమా హైమవతి, ప్రధానకార్యదర్శిగా వనమా మౌనిక, కోశాధికారిగా పోల సరిత ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి క్లబ్ ప్రతినిధులు ఎన్నిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, బుస్సా శ్రీనువాస్ పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి


కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న అమరవీరుల కుటుంబాలు

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 250 గజాల ఇంటి స్థలాన్ని జిల్లా కేంద్రంలోనే ఇవ్వాలని అమరవీరుల కుటుంబాలు బుధవారం జిల్లా కలెక్టర్ హరిచందనకు వినతి పత్రాన్ని అందజేశాయి. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆర్.నర్సింహ, జి.రఘురాం, జలందర్, ఏ.ఆనంద్, డి.నరేష్, శ్రీనివాసులు, ఎన్.వెంకట్‌రెడ్డి, బి.కోట్యానాయక్, కె.రాంబాబు, జి.మునీష్, జి.జ్యోత్స్న, బి.శ్రీలత తదితరులు ఉన్నారు.

ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

చిట్యాల: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 26న జిల్లా, మండల కేంద్రాల్లో సీపీఎంతో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆందోళన, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. చిట్యాలలో బుధవారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, మండల కమిటీ సభ్యులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, కత్తుల లింగాస్వామి, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, కల్లూరి కుమారస్వామి,

వైభవంగా సంక్రాంతి సంబరాలు


ఐఎంఏ భవన్‌లో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్న వైద్యులు, వారి కుటుంబ సభ్యులు

నల్లగొండ టౌన్: ఐఎంఏ నీలగిరి అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, వారి కుటుంబ సభ్యులు బుధవారం నల్లగొండలో ఐఎంఏ భవన్‌లో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. స్వీట్లు పంచుకొని, కోలాటం రూపంలో నత్యం చేసి సందడి చేశారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో అలరించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ అనితారాణి, సురేష్ కుమార్, ఏసీహెచ్ పుల్లారావు మాట్లాడుతూ ప్రతిఏటా సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యులు రమేష్, ప్రవీణ్, రాజేశ్వరి, ఏవీ.శ్రీనివాసరావు, విశ్వజ్యోతి, వినోద్, విజయకుమార్, ఈట లీలావతి, అరుంధతి, గుమ్మి శ్రీకాంత్‌రెడ్డి, హేమలత, గోపాల్‌రెడ్డి, మూర్తి, సత్యశ్రీ, సురేష్‌కుమార్, సుబ్బారావు, గౌరీ శ్రీ, సుధాకర్, డి.శ్రీనివాస్, విశ్వకర్‌రెడ్డి, రితేష్, లావణ్య, వినయ్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, తేజస్వి, ప్రజ్ఞ, సంధ్య, చంద్రమౌళి, త్రివేణి, దేవకి, మమత, పుష్ప, డానియల్, ప్రనూష, శశాంక, మౌనిక, కవిత, ప్రశాంత్, నగేష్, అనూషలు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు


ముగ్గులు వేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నల్లగొండ: పట్టణంలోని సాగర్ క్రాస్ రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల రంగుల ముగ్గులు వేసి అలరించారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిలివేరు యాదయ్య, యాస శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం త్రిమూర్తి, కె. నాగేశ్వర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


హరిదాసు వేషధారణలో పాఠశాల విద్యార్థి

ఆన్‌లైన్ ప్రక్రియ 50 శాతం

- ముమ్మరంగా అభయహస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ
- 'నల్లగొండ' పరిధిలో 83,702కు గాను 42,085 పూర్తి


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

నల్లగొండ టూటౌన్: అభయహస్తం కింద ఆరు గ్యారంటీల పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు 50 శాతం పూర్తయింది. నల్లగొండ మున్సిపాలిటీతో పాటు కనగల్, తిప్పర్తి, మాడ్గులపల్లి, నల్లగొండ మండలాల దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు శరవేగంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేస్తున్న సెంటర్లను సందర్శించి దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదులో సాంకేతిక ఇబ్బందులు రాకుండా పర్యవేక్షిస్తున్నారు.

నాలుగు రోజులుగా ప్రక్రియ

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 83,702 ప్రజా పాలన దరఖాస్తులు వచ్చాయి. వీటిని ఈ నెల 7వ తేదీ నుంచి ప్రభుత్వ యంత్రాంగం ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తోంది. నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేస్తున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఇప్పటికే జిల్లా కలెక్టర్ హరిచందన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. దీంతో డేటా ఎంట్రీ ప్రక్రియ వేగవంతమైంది. మొత్తం దరఖాస్తుల్లో నాలుగు రోజులుగా 42,085 ఆన్‌లైన్ చేయగా 50 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మరో నాలుగైదు రోజుల్లో ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.